# అధికారులు కీలక భూమిక పోషించాలి : కలెక్టర్





ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వీ పీ గౌతమ్

కొణిజర్ల, నవంబర్16: అర్హులైన వారు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు వినియోగంలో అధికారులు కీలక భూమిక పోషించాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. మండలంలోని తనికెళ్లలో ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ప్రతిఒక్కరికీ ఓటుహక్కు విని యోగం, సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పించే బాధ్యత అధికారులు చేపట్టాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ, ప్రలోభాలకు గురిచేస్తే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, గంట లోపు సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సంబంధితులపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు, ఓటర్లు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీడీవో మహాలక్ష్మి, కార్యదర్శి మురళి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం





కొణిజర్ల : గ్రామస్థాయి నాయకులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాసరావు, వైరా టౌన్ : వార్డులో యకుల ప్రచారం

కొణిజర్ల, నవంబర్16: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉప్పలచెలక, విక్రంనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ నెల 21న వైరాలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాన్సింగ్, రవీందర్, బాబు, కృష్ణమూర్తి, రాంజీ, చందు, మహేశ్, భాస్కర్, భోజరాజు, పాపారావు, సీతారాములు, హరి, రాంలాల్, శ్రీను, బాబు, కృష్ణ, లోక్యా, సీతూ, సురేశ్, రాముడు, సోందు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

వైరాటౌన్, నవంబర్16 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వైరా పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కౌన్సిలర్ మరికంటి డేడికుమారి, శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### తుమ్మలపల్లి పాఠశాలను సందర్శించిన ఎన్‌ఈఆర్‌టీ రాష్ట్ర పరిశీలకులు



తుమ్మలపల్లి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి

కొణిజర్ల, నవంబర్ 16: విద్యార్థుల సామర్థ్యం పెంపొందించేలా ఉపాధ్యాయులు సూచనలు పాటించాలని ఎన్‌ఈఆర్‌టీ బృంద రాష్ట్ర పరిశీలకులు ప్రసాద్, సునంద సూచించారు. తుమ్మలపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేసిన వారు 'లక్ష్య' కార్యక్రమ అమలును పరిశీలించారు. వార్షిక ప్రణాళిక, తరగతుల నిర్వహణ, ఎఫ్‌ఎల్ఎన్ రికార్డులను పరిశీలన చేసి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'విజయ'లో 'డాటాతాన్' కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది, విద్యార్థులు

కొణిజర్ల, నవంబర్ 16: అమ్మపాలెంలో విజయ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సీఎస్‌సీ వారు 'స్వేచ్ఛ' అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం 'డాటాతాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎస్‌సీహెచ్ సంధ్యారాణి ఆధ్వర్యంలో జీపీటీ ద్వారా చందమామ కథలను ఏఐ జనరేటెడ్ డేటాబేస్ లోనికి అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో సీఎస్‌సీ విభాగం అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌బాబు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిన్నయ్య, ఇతర విభాగాల అధిపతులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, సిబ్బంది

చింతకాని, నవంబర్ 16 : వాహనదారులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాజేందర్ అన్నారు. లచ్చగూడెం, కొదుమూరు గ్రామాల మధ్య గురువారంవిస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించి మాట్లాడారు. ద్విచక్రవాహనాలు, కార్లు తదితర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులు

వైరాటౌన్, నవంబర్16 : వైరా నియోజకవర్గ గ్లోరియస్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్.యోహన్, అధ్యక్షుడిగా జి.డేవిడ్, ఉపాధ్యక్షుడిగా ఎం.సత్యం, కార్యదర్శిగా ఎం.జాషువా, సహాయ కార్యదర్శిగా గరిడేపల్లి జాన్, ట్రెజరర్‌గా టి.జాయ్‌సన్, కె.చిన్నబాబు, సలహాదారులుగా ఎం.ఆనంద్‌కుమార్, కె.ప్రభుదాస్, వైరా లోకల్ కన్వీనర్‌గా ఎం.మెషాక్, కె.సియోను, కె.కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నేను లోకల్..నా కట్టె కాలే వరకు ఇక్కడే..

- ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్

ఖమ్మం, నవంబర్ 16: మీ ముందు ఖమ్మం అభివృద్ధి కనబడుతున్నదని.. కళ్లముందు నేను ఉన్నానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని 50వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం, 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కన్నతల్లికి గాజులు చేయించలేనోడు.. పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా.. అన్నట్లున్నది తుమ్మల వ్యవహారం అని అన్నారు. ఖమ్మం అభివృద్ధిని చూసి ఓటు వేయండని, నేను పక్కా లోకల్.. ఇక్కడే ఉంటా.. నైట్ హాల్ట్ ఖమ్మం.. నా కట్టె కాలే వరకు ఖమ్మంలోనే ఉంటానని అన్నారు. మరి కాంగ్రెస్ అభ్యర్థి నైట్ హాల్ట్ ఎక్కడ అని.. ప్రశ్నించారు. ఓటమి భయంతో తుమ్మల నా నామినేషన్ ఆపాలని చూసిండని, ఆయనది ఎప్పుడూ అధర్మ పోరాటమేనని అన్నారు. ఎదురొడ్డి పోరాడే సంస్కృతి ఆయనకు లేదని, బస్టాండ్ నేను కట్టిస్తే.. ఆయన కట్టిండని ప్రచారం చేస్తున్నాడని అన్నారు. ప్రజలారా నేను సైకిల్ మీద వెళ్లి నగరమంతా తిరిగిన విషయం మీకు తెలుసునని.. ఆ స్థాయిలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే సైకిల్‌పై తిరిగా.. ఖమ్మంలో విశాలమైన రోడ్లు.. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, చూస్తుంటే మీకే అర్థమవుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, దోరేపల్లి రవికుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, పాల నాగేశ్వరరావు, నల్లమోతు వేంకటేశ్వరరావు, పోటు సత్యనారాయణ, బత్తుల మురళీ, పారుపల్లి రాము, కొనకంచి యుగంధర్, వేగినాటి మధు, సాహు, ఆరెంపుల వీరభద్రం తదితరులు ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్